నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం ఆగస్టు 28,2024 www.navatelangana.com

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



నవ తెలంగాణ- మిర్యాలగూడరూరల్

స్థానిక విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో మంగళవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పాస్టర్ సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నందర్భంగా అయన కేక్ కట్ చేసి మహిళలకు, చిన్నారులకు స్వీట్లు వంపిణి చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయపడే చేతులే మిన్న అని ప్రతి ఒక్కరు పేదలకు సేవ చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ నందర్భంగా పిల్లలకు త్యాగమూర్తుల జీవిత కథలను వివరించారు. కార్యక్రమంలో రమాబాయి, దీనమ్మ, సుశీల, మార్తమ్మ, మేరి, జాన్సీ, రూతమ్మ, సిల్వి, వీణ, న్యాన్సి, ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ రెగ్యులర్ , బ్యాక్ లాగ్ పరీక్షల తేదీల ఖరారు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న వివిధ ఎంఏ,ఎంఎస్ సి ,ఎం ఎస్ డబ్ల్యూ ఎంబీఏ ఎంసీఏ పరీక్షలను సెప్టెంబర్ 6 నుండి నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఉపేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎం ఎస్‌సి, ఎంఎస్ డబ్ల్యూ మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు, ఎంబీఏ, ఎంబీఏ టిటిఎం, ఎంసీఏ, ఐఎంఈఏ మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలను సెప్టెంబర్ 6 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంఏ, ఎంఎస్‌సి, ఎంఎస్ డబ్ల్యూ, ఎంసీఏ, ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, ఎంబీఏ టిటిఎం, ఇంటిగ్రేటెడ్ ఫార్మా కెమిస్ట్రీ, ఐఎంఈఏ రెండవ సెమిస్టర్ పరీక్షలను సెప్టెంబర్ 9 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలను మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పరీక్షల యొక్క పూర్తి సమాచారం విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చెయ్యాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడ రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటివరకు రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.17 వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందని కానీ 42 వేల కోట్లు ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన విషయాలు మర్చిపోవద్దని ప్రభుత్వానికి గుర్తుచేశారు. మొండి బకాయిల పేరుతో రైతులను అన్యాయం చేయకుండా వెంటనే ఎన్పిఏను రద్దు చెయ్యాలన్నారు. ఆగస్టు 15 నాటికీ రుణమాఫీ మొత్తం పూర్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు మూడు విడతలలో 50 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలని లేకపోతే భవిష్యత్తు రైతు పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి,రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవిందరెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, ఊర్మిళ, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ, రైతు సంఘం నాయకులు ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, కన్నెగంటి రామకృష్ణ,మట్టారెడ్డి వినోద్ నాయక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ప్రతి రైతు ఖాతాలో రెండు లక్షల రుణమాఫీ నిధులను జమ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ డిమాండ్ చేశారు మంగళవారం ఆ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దామచర్ల మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కాకుండా మాట తప్పి రుణమాఫీ విషయంలో కొన్ని షరతులు పెట్టి కట్ ఆఫ్ డేట్ అని ఆధార్ కార్డు అనే రేషన్ కార్డు లింకులు పెట్టి ఏకకాలంలో చేస్తామని చెప్పి మూడు విడుదల మార్చినప్పటికీ ఇప్పటికీ రాష్ట్రంలో 45 శాతం



మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందన్నారు. ఇంకా 55 శాతం మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆలోచించి బేషరతుగా ప్రతి ఒక్క రైతు ఖాతాలో రెండు లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్ రైతు సంఘం నాయకులు ఎర్రా నాయక్ సి ఐ టి యు నాయకులు దయానంద్ పార్టీ మండల కమిటీ సభ్యులు ఖాజా మొహిద్దిన్, విజయ్ రైతులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనలో .. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ప్రతి వ్యక్తి బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలి
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి



నవతెలంగాణ - నాంపల్లి

సమాజంలో గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉపయోగించిన సరఫరా చేసిన అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాలను మత్తు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే ప్రతి సంఘంలో రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా రుణాలు చెల్లింపు చేస్తే ప్రభుత్వం నుండి వడ్డీ మాఫీ వస్తుందన్నారు. మహిళలకు పశువులు, కోళ్ళు, గేదెల కొనుగోలుకు రుణాలు ఇప్పించాలని అధికారులకు సూచించారు. తద్వారా తీసుకుని పశువులు, కోళ్లు, గేదెలకు ఉపాధి హామీ ద్వారా 100శాతం సబ్సిడీతో షెడ్డు నిర్మాణం చేసుకోవచ్చన్నారు. అనంతరం ఐకెపి, ఉపాధి హామీ, మండల పరిషత్ సిబ్బందితో కలిసి గంజాయి నిర్మూలించాలని కోరుతూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయం ముందు మొక్కలు నాటి ఉపాధి హామీ, మండల పరిషత్ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నాటిన మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరీ బాధ్యత అని అన్నారు. ఉపాధి హామీ ద్వారా నీటి సంరక్షణ పనులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులను ఒప్పించి ప్రతి రైతు భూమిలో ఫారం ఫాండ్స్ నిర్మించాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత, గ్రామాలలో మురికి కాలువల చివరన సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మేరీ స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారిణి ఝాన్సీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరా, ఏపీవో గుంటుక వెంకటేశం, ఏపీఎం వినోద్ కుమార్, సీసీలు సత్యనారాయణ, నాగమణి, సత్యం, టెక్నికల్ అసిస్టెంట్స్ ఈశ్వరయ్య, అంజయ్య, భాస్కర్, ధరం సింగ్, పంచాయతీ కార్యదర్శులు పెద్దలు, జావేద్, అశోక్, సంధ్య, మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాళ్ళు, గ్రామ సంఘం సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

29న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ క్లాక్ టవర్



రైతులకు షరత్తుల్లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29 కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలి సీపీఐ(ఎం) ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు.ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 లక్షలు రైతుల అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని తెలిపారు.మండల బ్యాంకులు, సోసెటి వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదని, ప్రభుత్వం జూలై 15 రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీ లో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు,రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకులు చుట్టూ , వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.






వన సంరక్షణకు చర్యలు తీసుకోవాలి



- అటవీశాఖ జిల్లా అధికారిరామ్మోహన్

నవతెలంగాణ -పెద్దవూర

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంపద వనాల మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి రామ్మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని చలకుర్తి గ్రామంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ టెన్నెల్ సమీపంలో 13 ఎకరాలు విస్తీర్ణం లో ఏర్పాటు చేసిన సంపద వనాలను క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ తో కలిసిఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సంపద వనాలను తిరిగి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సంపద వనాలు ఏపుగా పెరుగుతున్నాయని వాటికోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ ఉమాదేవి, జిల్లా ఫారెస్ట్ సెక్షన్ అధికారులు మధుసూదన్ రెడ్డి, మమతబాయి, ప్లాంటేషన్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఉడుతూరి రవీందర్ రెడ్డి, ఏఈఓ రాము, అంజి, మహేష్,తుమ్మల పల్లి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-హాలియా

బోయ గూడెం గ్రామానికి చెందిన కర్నాటి కవిత ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్నారు. ఆ విషయాన్ని యూటీఎఫ్ సభ్యుల ద్వారా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్సీ రూ.45 వేల సీఎం రిలీఫ్ చెక్కును రావడానికి తన వంతు సహాయ సహకారాలు అందించి మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం చేతులమీదుగా కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, దాస వెంకన్న ,టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వడ్య రాజు, అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మచ్చ సునీత ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, అంజయ్య, చంద్రయ్య ,సైదులు, అక్కయ్య బాబు షాపుద్దీన్ పాల్గొన్నారు.

సాగర్ 2 క్రస్ట్‌గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

- శ్రీశైలం జలాశయం నుండి 79,260 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎగువ శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 2 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 30026 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి 79,260 క్యూసెక్కుల వరద కొనసాగుతుంది.సాగర్ జలాశయానికి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,394 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9160 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8280 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 79,260 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పెండింగ్ కేసులు త్వరగా క్లియర్ చేయాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-నల్లగొండక్లాక్‌టవర్

సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లాపోలీస్ క ఆర్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఌషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలు,గంజాయి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ ,సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్

హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బిసి సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సౌకర్యాలను గురించి తెలుసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి బెన్ఫిట్ ను విద్యార్థులకు అందించాలని కోరారు.

అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన అనుముల పద్మ కు సీఎం సహాయ నిధి కింద మంజూర్కైన రూ. 2 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మంగళవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆలకుంట్ల సైదులు, ఆలకుంట్ల కిష్టయ్య, చంద్రయ్య, పుల్లయ్య, అంజయ్య, యాదయ్య, వెంకన్న, బాబురావు, యాదగిరి, లింగయ్య, సిద్దు, మధు, సైదులు, నర్సయ్య సుమారు 30 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి కార్యాలయంలో కిట..కిట

నవతెలంగాణ -నకిరేకల్



వ్యవసాయ అధికారి కార్యాలయం రైతులతో మంగళవారం కిటకిటలాడింది. రూ. రెండు లక్షల లోపు, రూ. రెండు లక్షల మించి రైతు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళన చెందిన రైతులు వ్యవసాయ అధికారిని కలిసి తమ సందేహాలను, అనుమానాలను నివృత్తి చేసుకుంటున్నారు. మరి కొంతమంది రైతులు రెండు లక్షల పైగా ఉన్న సదరు మొత్తాన్ని బ్యాంకులో చెల్లించి రసీదును వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేస్తున్నారు. వ్యవసాయ అధికారి జానీమియా, ఏఈవోలు ఏ. లింగయ్య, ఇదయతులా రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రుణమాఫీకి కావలసిన డాక్యుమెంట్లను స్వీకరిస్తున్నారు.

రుణ మాఫీ పొందని రైతులను గ్రామాల వారీగా సర్వే చేస్తాం

- జిల్లా వ్యవసాయధికారి శ్రవణ్ కుమార్



నవతెలంగాణ - శాలిగౌరారం

రుణ మాఫీ పొందని వారికి ప్రభుత్వం ఒక యాప్ ను రూపకల్పన చేస్తుందని,యాప్ రాగానే గ్రామాల వారీగా సర్వే చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు. మండలంలోని అడ్లూర్ గ్రామంలో పత్తి, వరి పొలాలను పరిశీలించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అయన రైతుల తో మాట్లాడుతూ రుణ మాఫీ కానీ రైతులు వ్యవసాయాధికారి కార్యాలయానికి ఆధార్ కార్డు తీసుకొని వస్తే పోర్టర్ లో రైతు రుణ మాఫీ కి సంబదించిన సమాచార పత్రాన్ని రైతులకు అందజేస్తామన్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కాని రైతుల కుటుంబ సర్వే త్వరలో నిర్వహించి పోర్టర్ లో పొందుపరుస్తామన్నారు.రైతులకు సరిపడా ఎరువులు సంవృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి సౌమ్య శృతి, ఏవో లు శ్రవణ్ కుమార్,నోముల కీర్తి,పంచాయతీ కార్యదర్శి నరేందర్, రైతులు బండి వీరయ్య, నల్లగొండ వీరయ్య పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థినికి వ్యాసరచన పోటీలో ..పట్టణ స్థాయిలో 3వ స్థానం



నవతెలంగాణ-మిర్యాలగూడ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ షేక్ హమీద్ నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఆదిత్య పాఠశాల విద్యార్థిని పట్టణ స్థాయి లో 3 వ స్థానం సాధించిదని, పాఠశాల కరెస్పాండెంట్ మారుతీ అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కి, మెడల్, జ్ఞాపిక ని బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ మారుతీ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ని చదువు తో పాటు అన్నీ రంగాలలో నిష్ణతులు గా తీర్చి దిద్దుటకి వివిధ పోటీ పరీక్ష లలో పాల్గొనటానికి ప్రోత్సహిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా బొట్టు శివకుమార్

నవతెలంగాణ - చండూరు



ఇటీవల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగట్టుప్పల్ మండలం లోని తెర ట్ పల్లి గ్రామానికి చెందిన బొట్టు శివకుమార్‌ను ఆ సంఘంబ రాష్ట్ర కమిటీగా రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ ప్రకటించారు. ఈ సందర్భంగా బొట్టు శివకుమార్ మాట్లాడుతూ 1998 నుండి హాస్టల్ విద్యార్థి దశ నుండి హాస్టల్లో ఎస్ఎఫ్ఐ సభ్యునిగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యునిగా చండూరు మండల కార్యదర్శిగా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా, జిల్లా ఉపాధ్యక్షునిగా, అనేక విద్యార్థి సమస్యలపై పోరాటం చేశారు. 2015నుండి 2023 వరకు సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శిగా పనిచేసినట్లు తెలిపారు.

ఉరుమడ్ల పాఠశాలలో బోనాల పండుగ

నవతెలంగాణ -చిట్యాల



మండలంలోని ఉరుమడ్ల ప్రగతి , సాయి విద్యానికేతన్ పాఠశాలల లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బోనాలను ప్రత్యేకంగా పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహారకర్త గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ,శేఖర్,జనార్ధన్, హంస శ్రీ,నిర్మల, దనమ్మ ,నాగమణి ,శిల్ప, రాజేశ్వరి, ఉషశ్రీపాల్గొన్నారు.

కాళోజీ పుస్తకాలయం ప్రారంభం

నవతెలంగాణ- చండూరు



సీబీఐ మాజీ జెడి వివి. లక్ష్మీనారాయణ జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలేజీ పుస్తకాలయాన్ని నెర్మట గ్రామంలో మంగళవారం ఆ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పింగిలి కవితా రెడ్డి మాజీ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బురుకల బిక్షమయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులు మాదగోని నాగార్జున గారు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు బురుకల ఎలక్షన్ గౌడ్ గారు నారపాక ఆంజనేయులు, మిట్టపల్లి రాజు, దాసరి ఆంజనేయులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏనుబాములలో యూత్ ఫర్ సేవా సంస్థ సహకారంతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ళ దేవరాజు సమన్వయ కర్తగా విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల రూపాయల విలువ గల స్కూల్ బ్యాగులను, నోట్ బుక్కులను, పెన్నులను మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతులోతు ధారాసింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆ సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని,ఉన్నత చదువులు చదివి జీవితంలో పైస్థాయికి ఎదిగి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చి, పుట్టిన ఊరికి,సమాజానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భరణి కుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, మహాలక్ష్మి, వెంకన్న, రాజ్యాలక్ష్మి పాల్గొన్నారు.


బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా షేక్ నయీామ్

నవతెలంగాణ-కొదాదరూరల్



బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షునిగా షేక్ నయీామ్‌ను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియమించారు. మంగళవారం పట్టణంలో పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో నయీామ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నయీామ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా పార్టీలో పని చేస్తున్న తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సమన్వయకర్త పైడిమరి సత్తిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో అన్ని వర్గాల వారిని కలుపుకొని పట్టణంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే అన్ని వార్డుల్లో కమిటీలు పూర్తిచేసుకుని ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. పట్టణంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు.

గ్యాస్ సిలిండర్ 'డెలివరీ దందా' ఆగదా..?



- జీతాలు లేవంటూ అదనంగా వసూలు చేస్తున్న డెలివరీ సిబ్బంది
- ఒక్కో సిలిండర్‌కి అదనంగా రూ.30 నుంచి రూ. 40 వరకు వసూలు
- జిల్లాలో 2,93,766 గ్యాస్ కనెక్షన్లు
- సంవత్సరానికి దాదాపు రూ. 3.5 కోట్లు వసూళ్లు !
- ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులు డెలివరీ బాయ్‌లు ప్రజలకు భారంగా అనిపియ్యకుండా ప్రతి సిలిండర్‌పై రూ.30 నుంచి రూ. 40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం సిలిండర్ రీఫిల్లింగ్ ఖరీదు రూ.876.5 ఉండగా ఇందులోనే గ్యాస్ ఏజెన్సీలకు డెలివరీ బాయ్‌లకు ప్రభుత్వం కమీషన్, డెలివరీ చార్జీలు అందిస్తున్నది. అయితే డెలివరీ బాయ్‌లు ఏజెన్సీలు మాత్రం ప్రతి సిలిండర్‌కు రూ.910 నుంచి రూ.920 వరకు వసూలు చేస్తున్నారు. జిల్లాలో ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలకు చెందిన డిస్టిబ్యూటర్లు ప్రజలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారు. ప్రతి ఏజెన్సీ నిర్వహకులు దూరంతో సంబంధం లేకుండా అధిక వసుళ్ళకు పాల్పడుతున్నారనేది బహిరంగ వాస్తవం. జిల్లా వ్యాప్తంగా 2,93,766 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. సుమారు నెలకు 1 లక్ష సిలిండర్లు సరఫరా అవుతున్నట్లు జిల్లాలో సమాచారం. సరాసరి ప్రతి సిలిండర్‌పై రూ.30 అధికంగా వసూలు చేస్తే లక్ష సిలిండర్లకు రూ.1.6 కోట్ల దందా నడుస్తున్నదని సమాచారం.

జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు..

జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాదరణ డిస్టిబ్యూటర్లు, 12 గ్రామీణ విత్రక్ డిస్టిబ్యూటర్లు ఉన్నారు. మొత్తం 25 ఏజెన్సీల పరిధిలో 1,66,508 సింగిల్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి. 50,032 డబుల్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి. 11,851 దీపం కనెక్షన్లు ఉన్నాయి, 51,359 సీఎస్ఆర్ కనెక్షన్లు ఉండగా మొత్తం 2,93,766 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. పట్టణాలలో ఒక కుటుంబానికి ప్రతి నెలకు ఒక సిలిండర్ అవసరం పడుతుండగా గ్రామాలలో ప్రతి మూడు నెలలకు ఒక సిలిండర్ వాడుతున్నట్లు తెలుస్తున్నది. ప్రతి నెల 25 ఏజెన్సీల ద్వారా 1 లక్ష సిలిండర్లు జిల్లాలో సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది.

డెలివరి బాయ్‌కి అదనంగా చార్జీలు చెల్లించాలా..?

ఇండియన్ ఆయిల్, బీపిసిఎల్, హెచ్‌పిసిఎల్ కంపెనీలకు చెందిన డిస్టిబ్యూటర్లు ప్రజల నివాసాలకు దూరంగా గోడౌన్‌లను ఏర్పాటు చేసుకొని సిలిండర్లను సరఫరా చేయాలి. సాదారణ డిస్టిబ్యూటర్లు తమ గొడౌన్ పరిధిలో చుట్టు 5కిలో మీటర్ల దూరం వరకు సిలిండర్ ఖరిదుపై అధికంగా వసులు చేయకుండా అందించాల్సి ఉంది. గోదామ్ వద్దకు లబ్ధిదారులు వెళ్లి సిలిండర్ తీసుకున్నట్లయితే ఖరీదుపై రూ.12 లబ్ధిదారునికి తగ్గించి అందించాలి అని జీవోలో చెప్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 0 నుంచి 15 కిలో మీటర్లలోపు సిలిండర్ పంపిణీకి ఎలాంటి అధిక ఖరిదు చెల్లిచవలసిన అవసరం లేదు. అదే విదంగా 16 కిలో మీటర్ల నుంచి 30 కిలోమీటర్ల వరకు సిలిండర్ సరఫర చేస్తే రూ. రూ.10, 30 కిలోమీటర్ల కంటే అధిక దూరం సరఫర చేస్తే రూ.15 మాత్రమే అధికంగా తీసుకోవాలి. ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు ఖరీదులోనే డెలివరి చార్జీలు, ఏజెన్సీ కమీషన్, లబ్ధిదారునికి అందించే సబ్సీడీ అన్ని కలిపి ప్రతి నెల ఖరీదును నిర్ణయిస్తుంది. ఏజెన్సీ నిర్వహకులు డెలివరి బాయ్స్‌కి జీతాలు అందజేస్తారు తప్ప ప్రజలనుంచి కమీషన్ వసూలు చేయడానికి వీలు లేదు. అయితే జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు మాత్రం వారికి ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు.

సిలిండర్ ధరపై అధిక వసుళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: జిల్లా పౌరసరపాలక శాఖ అధికారి రాజేశ్వర్

గ్యాస్ సిలిండర్‌పై ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై కఠినమైన చర్యలు ఉంటాయి. గతంలో వచ్చిన ఫిర్యాదులపై గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరించాము. అయినా వాళ్లు వినకుండా అధిక వసుళ్ళు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తే తనిఖీలు చేపట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.



వెల్ఫేర్ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ నిధులను కేంద్ర ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానానికి స్వస్తి చెప్పాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం సీఐటీయూ అఖిల భారత పిలుపు మేరకు దేశ వ్యాపితంగా అన్నీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,50,000 మంది భవననిర్మాణ కార్మికులు ఉన్నారనీ ప్రస్తుతం ప్రమాద బీమా రూ.6 లక్షలు, సహజ మరణానికి రూ.1 లక్ష మరియు దహన సంస్కారాలకు, పెళ్లి, కానుపు ప్రసూతి సహాయము కోసం రూ.30వేల చొప్పున అరకొరగా ఇస్తున్నారని వీటిని సంక్షేమబోర్డ్ నిధులను ఇన్సెరెన్స్ కంపెనీలకు అప్పచెప్పడానికి ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం చేయడం సంక్షేమ బోర్డ్‌ను ఎత్తివేసే విధానం తప్ప మరొకటి కాదన్నారు. మొత్తంగా దేశంలో ఉన్న కోట్లాది మంది భవన నిర్మాణ కార్మికులు కోట్లాది పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డ్‌ను లేకుండా చేసే కార్మికుల హక్కులను హరించ వేయడం తప్ప వేరేది లేదన్నారు. కార్మికశాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారెంటీలను భవన నిర్మాణ కార్మికులకు వర్తింప చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికునికి టూ వీలర్ వాహనాన్ని ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమాను దరఖాస్తు చేసుకున్న నెల రోజులలోపే భాదిత కుటుంభాలకు అందజేయాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్య సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు సాయి కుమార్, ఎల్లయ్య లింగయ్య రాము, వెంకన్న పాల్గొన్నారు.

నరసింహాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీలక్ష్మీనరసింహస్వామి మహా క్షేత్రంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేవస్థానంలో దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, మూర్తి లక్ష్మీనరసింహమూర్తి పంచసూక్త విధానముగా పంచామృత అభిషేకములు, అర్చనలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

సంపద వనాలను కాపాడాలి సీఆర్డీ బాబ్జీ

నవతెలంగాణ-మునగాల



సంపద వనాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ (సిఆర్డి) బాబ్జీ అన్నారు. మంగళవారం మునగాల బరాఖత్ గూడెంలో గల సంపద వనాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బతికించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు ఎండి పోకుండా చూడాలన్నారు. సంపద వనాల్లోని మొక్కలను చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్, డిఇఇ వసంత, ఎంపిడిఓ శైలజ, ఇసి కల్యాణ్, టి ఎం ఎస్ శ్రీధర్, శేఖర్, పిఎస్ లు శ్వేత, కృష్ణవేణి పాల్గొన్నారు.

గిరిజనులుకు అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మఠంపల్లి

జిల్లాలో సుమారు 4,200 మంది గిరిజనులు గ్రామసభద్వారా హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారుని వారందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య పాండు నాయక అన్నారు. ఈ విషయమై మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలో గిరిజన సంఘం నాయకులు లింగనాయక్, కెసియ్యాయక్ వశ్య రాము, సాంబయ్య అశోక్ పాల్గొన్నారు.

టీవీ సీరియల్ నటి అశ్వితకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్ నగర్

రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రంగస్థలం పౌరాణిక కళాకారుల ఉత్సవాల్లో భాగంగా హుజూర్నగర్ వాసి అయినా కొమరబోయిన నాగరాజు అన్నపూర్ణ దంపతుల కుమార్తె సీనియర్ కళాకారుడు గోపబోయిన వెంకటేశ్వర్లు మనవరాలు టీవీ సీరియల్ నటి అశ్వితను సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి జానపద కళాకారుల సంఘం కార్యదర్శి సుంచు లింగయ్య దొంతగాని సత్యనారాయణ చప్పిడి బిక్షం లు మాట్లాడుతూ అశ్విత రాబోయే కాలంలో మరిన్ని సీరియల్ ల లో నటించి గొప్ప నటిగా గుర్తింపు పొందాలనిమంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు అనంతరం అశ్విత మాట్లాడుతూ తనకు సన్మానం చేసిన కళాకారులు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.



కవితకు బెయిల్.. బీఆర్ఎస్ శ్రేణుల హర్షం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆలస్యమైనా న్యాయం గెలిచిందంటూ న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.మంగళవారం భారత జాగృతి సభ్యురాలు,మాజీ పార్లమెంట్ సభ్యులు కల్వకుంట్ల కవిత బెయిల్ పై కడిగిన ముత్యంలా బయటకు రావడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.గత ఆరు నెలలుగా కవితక్కకు పట్టిన గ్రహణం నేటితో వీడిందని అన్నారు.కెసిఆర్,కేటీఆర్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ ల నాయకత్వం లో పార్టీ పునరుజ్జీవనం పోసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, సోమేశ్, హరినాయక్ ,పులుసు ఉప్పలయ్యవెంకటేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లు దొంగతనం చేస్తున్న దొంగల అరెస్ట్

- 26 కేసుల్లో 31 మోటార్లు, రూ.10.01 లక్షల నగదు సీజ్
- ఆటో, 3 బైక్, సెల్ ఫోన్స్ స్వాధీనం
- గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్నగర్, పాలకవీడు, చిలుకూరు, మేళ్లచేరువు పోలీసు స్టేషన్‌ల పరిధిలో 26 కేసులు
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్నగర్, పాలకవీడు, చిలుకూరు, మేళ్లచేరువులలో మోటార్ల దొంగతనానికి పాల్పడుతున్న 26 కేసుల్లో నిందితులుగా ఉన్న ఐదుగురిని గరిడేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి మంగళవారం స్థానిక జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఉప్పతల వాసు, మఠంపల్లి మండలానికి చెందిన వేముల కోటేశ్వర్ రావు, అకారపు వెంకటి, అజ్మీర మంత్రియ నలుగురు వ్యక్తులు జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారు. నలుగురు కలిసి హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలో గత సంవత్సర కాలం నుండి నుండి గరిడేపల్లి, హుజూర్నగర్, మట్టంపల్లి, మేళ్లచెరువు, పాలకవీడు, చిలుకూర్ పోలీసు స్టేషన్ ల పరిధిలో వ్యవసాయ బావులపై వాగులపై, చెరువులపై రైతులు నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు మోటార్‌లను దొంగిలించడం కోసం పగటిపూట రక్కి చేసి మోటార్‌లు ఎక్కడ ఉన్నావో గుర్తించి అదే రోజు రాత్రి కానీ తెల్లారి కానీ అర్ధరాత్రి బైక్, ట్రాలి ఆటోపై వచ్చి మోటార్‌లు ఎత్తుకు వెళ్లడం చేస్తున్నారు. అదేవిధంగా మోటార్ లోని వైండింగ్ కోర్ ఎత్తుకు వెళ్ళి వాటిని మట్టంపల్లిలో పాత ఇనుము వ్యాపారి గడగంట్ల శ్రీనుకు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. కాగా మోటార్లు, మోటార్‌కోర్‌లు (కాఫర్ వైర్) దొంగతానాలు చేస్తున్న దానిపై పోలీసు సిబ్బంది అప్రమత్తమై నిఘా ఉంచారు. కేసుల దర్యాప్తులో భాగంగా సోమవారం గరిడేపల్లి పోలీసులు మండల పరిధిలో కల్మలచెరువు రోడ్డులో పరెడ్డిగూడెం స్టేజి వద్ద వాహనాలు తనికి చేస్తుండగా ద్విచక్రవానంపై ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఉప్పతల వాసు, మఠంపల్లి మండలానికి చెందిన వేముల కోటేశ్వర్‌రావులు పోలీసులను గమనించి తప్పించుకోవాలని ప్రయత్నించగా అనుమానాస్పదంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇరువురి వద్ద 5 లక్షల నగదు లభించింది. వీరిని విచారించగా మోటార్లు, మోటార్ కోర్ వైర్ దొంగతనం చేసి అమ్ముతున్నట్లు విచారణలో పేర్కొన్నారు. మోటార్ కోర్ అమ్మిన డబ్బులను అకారపు వెంకటి, అజ్మీర మంత్రియతో కలిసి తాము గత సంవత్సరము నుండి దొంగతనాలు చేస్తున్నామని తెలిపారు. అమ్మిన సొత్తును మట్టంపల్లికి చెందిన పాతసామాను వ్యాపారి శ్రీను వద్ద ఉంచి డబ్బులు పంచుకునేందుకు వెళుతుండగా వీరిపై పోలీసులు నిఘా పెట్టారు. కాగా కాసారిగూడెం వద్ద అకారపు వెంకటి, అజ్మీర మంత్రియల వేర్వేరుగా బైక్స్‌పై వస్తుండగా వీరిని పట్టుకుని 3.81 లక్షల నగదును పోలీసులు స్వాదినం చేసుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారం మేరకు మటంపల్లిలోని పాతసమాను వ్యాపారి శ్రీను వద్ద రూ.1.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. 135 మోటార్ల నుండి దొంగిలించిన వైండింగ్ కాఫర్ వైర్ అమ్మగా వచ్చిన మొత్తం 10 లక్షల 1 వేయి నగదు సీజ్ చేశారు. అలాగే 4,34,000/- విలువ గల 31 మోటార్‌లు దొంగతనానికి ఉపయోగించే ఆటో, 3 బైక్, సెల్ ఫోన్స్ సీజ్ చేశారు. గతంలో నిందితులకు పలు కేసులతో సంబంధాలు ఉన్నాయని యస్పీ పేర్కొన్నారు. కేస్‌ను చేధించిన హుజూర్ నగర్ సిఐ జి చరమందరాజు, గరిడేపల్లి యస్ఐలు సైదులు, సిహెచ్ నరేష్, ఐడి పార్టీ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, శ0భయ్య రామారావు లను ఈ సందర్భంగా యస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు యస్పీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ హైదరాబాద్ జోన్ నాయకులు సుంకరి శ్రీనివాస్



నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీలో నెలకొన్న వివిధ రకాల ఉద్యోగ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ హైదరాబాద్ జోన్ నాయకులు సుంకరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక డిపోలో వారు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని రాష్ట్రప్రభుత్వంలో విలీనం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు, మెడికల్ యుఎన్ ఎఫ్ఐటి అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెఎసి నల్లగొండ రీజియన్ కార్యదర్శి యస్‌యస్ గౌడ్ మాట్లాడుతూ 2013, 2017ల ఆర్పీఎస్ బకాయిలను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. 2021 వేతన సవరణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు వి సేవ్యా, ఆర్ సైదులు నాయకులు రేస్ శ్రీనివాస్ గౌడ్, లచ్చయ్య, ఏకాంబరము, రావు, సైదులు, వెంకటయ్య, జి.ఎల్ రావు, పవన్, విజయ భాస్కర్, సావిత్రి, మాధవి, యల్లమ్మ, ఉమామహేశ్వరీ, రాజేశ్వరి, జరీనా బేగం పాల్గొన్నారు.

విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించాలి



- సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రభలి ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టణ ప్రజలను కాపాడాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ పార్టీ ఆఫీస్ కామ్రేడ్ ధర్మాభిక్షం భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విషజ్వరాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని వార్డులలో పారిశుధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని వార్డులలో వైద్య ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా పట్టణ ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు, నిమ్మల ప్రభాకర్, పెండ్ర కృష్ణ, ఎస్.కె పాషా, నాయకులు గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

నాణ్యమైన మందులు విక్రయించాలి: ఏడీఏ

నవతెలంగాణ-మునగాల



డీలర్లు రైతులకు నాణ్యమైన పురుగు మందులనే విక్రయించాలని కోదాడ ఏడీఏ ఎల్లయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయశాఖ డీలర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే అమ్మాలని తెలిపారు. స్టాక్ రికార్డులను సక్రమంగా చూసుకోవాలన్నారు. వ్యాపారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులో రైతులకు అవసరమైన మందులను మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు, వ్యవసాయ విస్తరణ అధికారు రమ్య, ఉషశ్రీ, డీలర్లు, చలసాని ప్రసాద్, అన్నెం రామి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా రైతులకు డెయిరీపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-పెన్ పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మండల సమాఖ్య కార్యాలయంలో పాడి పశువుల లబ్ధిదారులైన మహిళా రైతులకు మంగళవారం మండల వెటర్నరీ డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం అజయ్ నాయక్ మాట్లాడుతూ మండలానికి పాడి పశువులు కొరకు 60 యూనిట్స్ మంజూరయినట్లు, మహిళా సంఘంలో సభ్యురాలు ఉండి గతంలో ఒక గేదె ఉన్న వారిని గుర్తించి వారికి ఆ లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన వారికి ఈ పాడి గేదెలను వేరే రాష్ట్రంలో జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీనిధి ద్వారా డబ్బుల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం వెటర్నరీ డాక్టర్ వై కిరణ్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, కళ్యాణి, జయమ్మ, ఆశ, అన్ని గ్రామాల విఓఏలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడ టౌన్



ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ చౌరస్తా నుండి ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వ్యవసాయ మార్కెట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ ఊరేగింపుతో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్‌కు స్వాగతం పలికి పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేయించారు. పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అంజన్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, అనంతగిరి జర్నలిస్టులు మునగాల జర్నలిస్టు, పాల్గొన్నారు

రైతు రుణమాఫీపై ఆందోళన వద్దు



- మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ

నవతెలంగాణ-తుంగతుర్తి

అర్హతలు ఉన్నా రుణమాఫీ కానీ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెం రైతు వేదికలో రైతుల నుంచి రుణమాఫీ దరఖాస్తులను స్వీకరించి అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు రుణమాఫీ కానీ రైతులు ఆధార్ కార్డుతో రుణమాఫీ వివరాలు తెలుసుకోవాలని సమస్య పరిష్కారానికి కావలసిన పత్రాలు జత చేసి ఏఈఓ లకు అందజేయాలని సూచించారు. రైతు భరోసా పంట రుణమాఫీ యాప్ ను తెలంగాణ వ్యవసాయ శాఖ రూపొందించిందని తెలిపారు. రుణమాఫీ వర్తించని రైతుల సమాచారం తెలుసుకొని యాప్ లో నమోదు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాయిశ్రీజన పాల్గొన్నారు.

బెల్లంకొండ కృష్ణ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణానికి చెందిన సీనియర్ ఆర్ఎంపి బెల్లంకొండ కృష్ణ మృతికి ఆర్ఎంపీల సంఘం డివిజన్ అధ్యక్షుడు మన్సూర్ అలీ మరియు పలువురు ఆర్ఎంపీలు సంతాపం ప్రకటించారు కృష్ణ గొప్ప సేవా గుణం కలిగిన వ్యక్తిని మంచి వ్యక్తిని ఆయన ఆ కాలమరణం దురదృష్టకరమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ సంగం కార్యదర్శి సన్నిధి వెంకటేశ్వర్లు ఏ శ్రీనివాస్ పూలరాజు మదనాచారి బెల్లంకొండ చిరంజీవి గురువయ్య ఎస్కే సైదా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

బదిలీపై వెళ్లిన ఏడీఏ వెంకటేశ్వరరావుకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్


అలేరు మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ కార్యాలయం వద్ద 9ఏండ్ల నుండి ఆలేరు ఏడీఏగా విధులు నిర్వహించి భువనగిరికి బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వరరావును స్థానిక ఏవోలు, ఏఈవోలు శాలువా,పూలమాలలతో సన్మానించారు. జ్ఞాపకార్థం మెమోంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవోలు, ఏఈవోలు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హైడ్రాపై సీఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య లేఖ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. హైడ్రాపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, చెరువులు,కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు.



షరతుల్లేకుండా రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

షరతులు లేకుండా బ్యాంకులో అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ రేషన్ కార్డు, ఐటీ రిటర్న్స్,పేరుతో షరతులు విధించి రుణమాఫీ అమలు చేయడంలో రుణ మాఫీకాక రైతులు బ్యాంకు అధికారులు ,వ్యవసాయ అధికారుల చుట్టూ రైతులు కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారని రీ షెడ్యూల్ చేసుకున్న వారికి కూడా ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు డేటా ఎంట్రీలో ఆపరేటర్లు, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం సకాలంలో రైతుల రుణమాఫీ,



లిస్టులను ప్రభుత్వానికి పంపకపోవడంతో రుణ మాఫీకి నోచుకోవడం లేదన్నారు. అర్హత ఉండి రుణ మాఫీకానీ రైతులు అయోమయంతో, ఆందోళన గురవుతున్నారన్నారు.యాదాద్రి జిల్లాలో 20 సహకార బ్యాంకులు ఉండగా సగం మందికి మాత్రమే మాఫీ అయ్యాయని తెలిపారు.సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మోత్కూరు సహకార బ్యాంకు ద్వారా 876మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉండగా 318మందికి మాత్రమే రుణ మాఫీ చేశారన్నారు.తుర్కపల్లి సహకార బ్యాంకు ద్వారా 1040మంది రుణ మాఫీఅర్హులుకాగా677మందికి రుణమాఫీ చేశారన్నారు.జిల్లా పరిపాలనాధికారి జగన్‌మోహన్, జిల్లా వ్యవసాయాధికారి నీలిమ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుమంగ నర్సింహులు, బూరుగు కృష్ణారెడ్డి ,పైళ్ళ యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులు కోమటి రెడ్డి చంద్రారెడ్డి, కందాడి సత్తిరెడ్డి, గన్నెబోయిన విజయభాస్కర్, బబ్బురి పోశెట్టి, పొట్ట శ్రీను, రేసు రామచంద్రారెడ్డి, నూకల భాస్కర్‌రెడ్డి, ర్యాకల శ్రీశైలం, మచ్చభాస్కర్, ఎండిఖలీల్,ముద్దపురం బాలనర్సింహ,మాదగోని మారయ్య,చౌరెడ్డి సత్తి రెడ్డి,నూకల అరుణ, దుడుకనాగమణి పాల్గొన్నారు.

30న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రయివేట్‌రంగంలో ఈనెల 30 తేదీన ఉద్యోగాలకు గురువారం ఉదయం 11:00 గంటలకు జిల్లా ఉపాధికల్పనా కార్యాలయంలో ఇంట ర్వ్యూ ఉంటుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి సాహితి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఇంటర్వ్యూలలో ముత్తూట్ మైక్రోఫిన్ కంపెనీ వారు పాల్గొనగా 35 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రిలేషన్ ఆఫీసర్ ఉద్యోగానికి గాను 30 ఖాళీలు ఉండగా ఇంటర్/డిగ్రీ అర్హతతో రూ.16,000 నుంచి రూ.22,000 వేతనం ఉంటుందన్నారు.బ్రాంచి రిలేషన్ మేనేజర్ ఖాళీలు రెండు ఉండగా డిగ్రీ ఉత్తీర్ణతతో సంబంధిత అనుభవం కలిగి ఉండాలని వేతనం రూ.22,000 నుండి రూ. 30,000ఉంటుందని తెలిపారు.స్త్రీలు, పురుషులు ఎవరైనా అర్హులని తెలిపారు.

ఆరోగ్యసేవలపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం బొల్లపల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రంలో రోగులకు అందుతున్న సేవలపై మంగళవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని హాజరై మాట్లాడారు.12 రకాల డయాగ్నస్టిక్ పరీక్షలు అర్హులైన లబ్ధిదారులకు సేవలు అందించాలన్నారు. అయుష్మాన్ కార్డు (హెల్త్ ఐడీ) కార్డులు , టీబీ స్క్రీనింగ్, చికిత్స, జనాభాగణన, కమ్యూనిటీ బేస్డ్ అసెస్‌మెంట్ చెక్‌లిస్ట్ , ఆశా, ఎన్సీడీల స్క్రీనింగ్ , చికిత్స, సికిల్ సెల్‌స్క్రీనింగ్, చికిత్స సేవలు అందుతాయని తెలిపారు. యోగా, వ్యక్తిగత పరిశుభ్రత ఆహార వైవిధ్యం, పోషకాహారం (రక్తహీనతతో సహా), పదార్థ దుర్వినియోగం, పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్, మానసికఆరోగ్యం సేవలపై ఆరోగ్యవిద్య అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్‌యామిని, పల్లె దవాఖాన డాక్టర్లు మురళి, తులసి ప్రీతి కాంచన నిఖిల్, విజయ, దివ్య ,పర్యవేక్షణ అధికారులు రమాదేవి,రేణుక, విజయ, ప్రఫుల్ల పుష్ప,సురేష్‌కుమార్, జెవీఎస్.రెడ్డి ,కిరణ్, వసుధ,కస్తూరి, వినోద పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో మంగళవారం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను డి.కృష్ణవేణికి రూ.19,000,కే.చంద్రయ్యకు రూ.60 వేల చొప్పున చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్,మాజీ వైస్ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు బోయ దేవేందర్,వెల్గ రాజశేఖర్‌రెడ్డి,ఢిల్లీ శేఖం రెడ్డి,మాదగోని శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొర్పురి సైదులు,జంద్రు అంజిరెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ ,భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.జిట్టా బాలకృష్ణారెడ్డికి అందిస్తున్న వైద్య వివరాలను యశోద డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు.

ప్రజాపాలన పేరుతో కార్మికవర్గాన్ని మోసగిస్తున్న ప్రభుత్వం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ సమస్యలను పరిష్కరిష్కరించకపోగా కార్మికులపై దాడి చేస్తున్నదని సీఐటీయూ అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు.మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి వస్తున్న పథకాలను కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఇవ్వొద్దంటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల కంటే భవనంనిర్మాణ రంగం పెద్దదని కార్మిక వర్గం ఎక్కువ బవనిర్మాణరంగం పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాలు డ్యాములు బిడ్జిలు ప్రాజెక్టులు ఓ పాటు ప్రైవేటుకు సంబంధించిన ఇండ్ల నిర్మాణం చేస్తూ వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసుకున్న తర్వాత నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరగలేదని, సమస్యలు పరిష్కారం కాలేదని అనేక మాయమాటలు చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత భవనిర్మాణ కార్మికులకు వస్తున్న సంక్షేమ పథకాలు కాంట్రాక్టు కంపెనీలకు అప్పజెప్పాలని చూస్తున్నారని



విమర్శించారు.జిల్లాలో అనేక రకాలైన క్లయిమ్స్ యాక్సిడెంట్, మ్యారేజ్ గిఫ్ట్,పిల్లల స్టయిఫండ్ కార్డ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.డీసీఎల్‌లో ఆఫీసులో తిరిగినా కానీ పరిష్కారం చేయడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సెజ్ ద్వారా వస్తున్న డబ్బులను ఇతర రంగాలకు ఉపయోగించుకుంటూ, భవాని నిర్మాణ కార్మికులను పట్టించుకోవడంలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మాయకృష్ణ,తెలంగాణ భవననిర్మాణ కార్మిక యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కూరెళ్ల నర్సింహా, శ్రీనివాస్, శివకుమార్, మారయ్య ఎల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో కూడిన భోజనం అందించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అంగన్‌వాడీస్కూల్‌లో పిల్లలకు, తల్లులకు, గర్భిణులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందించాలని జిల్లా ఐసీడీఎస్ అధికారి కెవీ.కృష్ణవేణి అన్నారు.ఆలేరు నియోజకవం కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్వాడీ సహాయకులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడీసెంటర్ల ద్వారా ఆహారం అందించే విషయంలో నాణ్యతా ప్రమాణాలతో రాజీ లేదన్నారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నగుడ్లు, పాడైపోయిన గుడ్లొస్తే తీసుకోవద్దని హెచ్చరించారు. అంగన్వాడీకేంద్రంలో స్పాట్ ఫీడింగ్ టీహెచ్ఆర్ ఇచ్చేటప్పుడు సరుకుల నాణ్యతను పరిశీలించిన తర్వాతనే లబ్దిదారులకు అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో మాత్రమే తల్లులను, పిల్లలను భోజనం చేసేలా చూడాలన్నారు.పని విషయంలో నిబద్ధత లేకుండా అలసత్వంతో ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి స్వరాజ్యం, రేఖ,సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లుపాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ కూతురు ప్రణయ-భార్గవ్‌గౌడ్ నూతన వధూవరులను మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, బోడిగె బాలకృష్ణగౌడ్, చెరుకు లింగస్వామిగౌడ్, చిలివేరు శ్రీశైలం, ఆవుల యేసు, ఎమ్‌డి.ఎజాస్, కరీమ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



యాషిస్‌ఆయిల్‌ను విక్రయిస్తున్న ముఠా అరెస్టు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అక్రమంగా యాషిస్ ఆయిల్‌ను తరలిస్తున్న ముఠాను ఎస్‌టీ పోలీసులు చౌకచక్యంగా మంగళవారం పురపాలక కేంద్రంలో పట్టుకున్నారు.ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోవిందరావు (36), కొర్రి రాంబాబు (30)లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు.వీరిద్దరూ అగ్రికల్చర్ వర్క్ మీద తెలంగాణలో పోచంపల్లి ప్రాంతంలో తిరుగుతూ అగ్రికల్చర్ మందులు అమ్ముతూ జనాలను నమ్మిస్తూ జలసాలకు అలవాటు పడ్డారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ నుండి యాషిస్ ఆయిల్‌ను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నారు.మంగళవారం హైదరాబాద్ చంటి లక్ష్మీనాయుడు వద్ద 10.2 కేజీల యాసిస్ ఆయిల్‌ను తీసుకొని కొత్తగూడెం పోచంపల్లి ఆర్టీసీ బస్సులో వస్తుండగా పోచంపల్లి పురపాలకకేంద్రం అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద పక్కా సమాచారంతో భువనగిరి ఎస్ఓటీ పోలీసులు బస్సులో యాషిష్ ఆయిల్‌ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.స్థానిక పోలీసులకు విచారించగా యాషిస్ ఆయిల్‌ను అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు.వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు,10.2 కేజీల యాసిస్ ఆయిల్ విలువ కోటి 50లక్షలా 20వేలా రూపాయలు ఉంటుంది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'బీజేపీ,బీఆర్ఎస్‌లు వేర్వేరు కాదు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ,బీఆర్ఎస్‌లు వేర్వేరు కాదని..రెండు ఒక్కటేనని తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి తెలిపారు.మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.ఐదు నెలల తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీహార్ జైలు నుండి బెయిల్ పై విడుదలైన సందర్భంగా ఆమె స్పందించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులంతా కలిసి ఢిల్లీలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు పరేడ్ చేసి కాళ్లబేరం ఆడి బెయిల్ తెచ్చుకున్న కల్వకుంట్ల కుటుంబమని పేర్కొన్నారు. బెయిల్ వస్తదని ముందు నుండి కాంగ్రెస్ చెబుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక మహిళ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయి జైలుకు పోయిందంటే తెలంగాణ రాష్ట్రానికి ఒక మచ్చలాగా మిగిలిపోయిందన్నారు.మాజీ మంత్రి కేటీఆర్‌కు తన చెల్లి ఎందుకు జైలు పోయిందో చెప్పుకునే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న మహిళల గౌరవాన్ని తగ్గించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదే ఆరోపించారు.



డాక్టర్ విజయలక్ష్మికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1992-93 సంవత్సరంలో పదో తరగతి విద్యను డాక్టర్ విజయలక్ష్మి అభ్యసించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రికి నూతనంగా ఆమె డాక్టర్‌గా వచ్చినందుకు మంగళవారం డాక్టర్ విజయలక్ష్మిని ఆమెతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆమెకు స్వాగతం పలుకుతూ మెమోంటో అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. డాక్టర్‌గా విజయలక్ష్మి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, అందరి ఆదరాభిమానాలు పొందాలని చిన్ననాటి స్నేహితులు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, చింతల బాలకృష్ణారెడ్డి, వరగంటి రాజేందర్‌గౌడ్, గజం ఆనంద్, బొంగు పాండుగౌడ్, మాధవచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.



ప్రభుత్వ హాస్పిటళ్లలో అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టి అన్ని ప్రభుత్వ హాస్పిటళ్లలో అన్నిరకాల జబ్బులకు వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనేక మారుమూల గ్రామాలలో డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా లాంటి విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పభుత్వాస్పత్రుల్లో జ్వరాలు వచ్చినప్పుడు ప్రజలు టెస్టుల కోసం పోతే అన్ని రకాల టెస్టులు చేయకపోవడంతో డెంగ్యూ టెస్టు చేయడానికి కిట్లు లేకపోవడంతో వేలాది రూపాయలు ప్రయివేట్‌ల్యాబ్‌లలో పెట్టి టెస్టులు చేయించుకోలేక, డెంగ్యూ జ్వరం వస్తే వైద్యం ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఇవ్వకపోవడంతో లక్షలాది రూపాయలు పెట్టి ప్రయివేట్ హాస్పిటల్స్‌లో వైద్యం చేసుకోలేక అనేకమంది పేదలు, వ్యవసాయ కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్పిటళ్లలో అన్నిరకాల టెస్టులు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని కేర్చిపల్లి నుండి బూర్లగడ్డ వరకు గల రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి నీరు నిలిచి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు సౌజన్యంతో మంగళవారం రూ.25 వేలవ్యయంతో మట్టిపోసి గుంతలు పూడ్చి మరమ్మతులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉంగరాల సోమయ్య, బర్మజంగయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి, గుండురాజిరెడ్డి, మహేష్, నర్సింహా, రాములు, పెంటయ్య సురేష్, శ్రీకాంత్‌రెడ్డి, గుండు భాను, చందర్‌రెడ్డి, బాలరాజు, బుచ్చయ్య, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 05 సెప్టెంబర్, విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా నిర్వహించు వ్యాసరచన పోటీలు విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.విజయం సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు సంస్థ అందజేయనుంది. 8వ,9వ, 10వ తరగతుల నుండి ప్రతితరగతికి ఐదుగురు విద్యార్థులు పాల్గొనేలా చొరవ తీసుకోగలరని ఆయా పాఠశాల చెందిన బాధ్యులను సంస్థ సభ్యులు కోరారు.విద్యార్థి విజయంలో ఉపాధ్యాయుని పాత్ర ముఖ్యమని సభ్యులు పేర్కొన్నారు.వ్యాసరచన పోటీలను ఎస్ఆర్కెవి పాఠశాలలో,తేది 2,ఉదయం 11 -12 గంటల అదే సమయంలో పరీక్ష నిర్వహించబడుతుందని చెప్పారు. మరిన్ని వివరాలకు నిర్వహక సంస్థలు,జనని స్వచ్ఛంద సేవా సంస్థ,సంప్రదించాల్సిన నెంబర్ కె.కమలాకర్, కన్వీనర్ 9849790604,మైదం భాస్కర్ చైర్మెన్ 9392311443, పేరపు ఆనంద్ అధ్యక్షులు 8688273114కు సంప్రదించాలని కోరారు.

శ్రావణమాసం ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

శ్రావణ మాసం పురస్కరించుకొని కైలాసపురంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి రమేష్ అపర్ణ రాణి ఫ్యాక్టరీ ల్యాబ్ ఇన్‌చార్జి కొమురవెల్లి సాంబయ్య , డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి చీరసారే సమర్పించారు.బచ్చన్నపేట శ్రీరామ్ మొబైల్స్, మాసాపేట ఎల్లారెడ్డి విజయ నూతన వధూవరులు హరినాథ్‌రెడ్డి కావ్య అమ్మవారిని దర్శించుకున్నారు.నూతన వధూవరుల పెళ్లిరోజు సందర్భంగా కైలాసపురంలో వారి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చింతకింది వెంకటేశ్వర్లు లత, శ్వేత సాఫ్ట్వేర్ బెంగళూరు, నారాయణపురం విజయ డెయిరీ డైరెక్టర్ వేముల సంజీవరెడ్డి వెంకటమ్మ, ప్రముఖ వ్యాపారవేత్త రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకు భుజాల విశ్వనాథంగుప్తా, ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య నాయకులు గడ్డం ఆంజనేయులుగుప్తా, ప్రముఖ పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకుడు గుండావీరేశం, ఆర్యవైశ్య నాయకురాలు మిర్యాలగూడెం సముద్రాల ధనలక్ష్మి నాగేష్ గుప్తా, గుడిపాటి స్వాతి నరేష్, ఆలేరు పట్టణ వన్ గ్రామ్ గోల్డ్అధ్యక్షుడు గంప గంప శ్రీమన్నారాయణ మంజుల, మల్లాపురం ఉగ్గుపూజారి రాజయ్య రాధమ్మతదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పీవీ.శ్యాంసుందర్ జన్మదిన వేడుకలు


నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో, ఎయిమ్స్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే రాయగిరిలోని సహోదయ అనాథాశ్రమంలో అన్నదాన ం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పల శ్రీధర్, దేవరుప్పులపృథ్వీరాజ్, వెంపటి సుదర్శన్, దీకొండసత్యనారాయణ, పొట్ట మహేష్, గోరుకంటి శివకుమార్, ప్రవీణ్, శివ, నాని, నరేష్, బబ్లు పాల్గొన్నారు.

ఆలేరు ఉపకోశాధికారి శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఉప కోశాధికారి కట్ట శ్రీనివాసులు తెలంగాణ రాష్ట్ర ట్రెజరీ అండ్ అకౌంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భం పురస్కరించుకొని, టాప్రా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంఘం సభ్యులు కార్యాలయం వద్ద శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు పోతుగంటి రాజయ్య, గోపరాజు లక్ష్మీనారాయణ ,గుండు జగన్మోహన్, ఆనందం, జి రామచంద్రయ్య , యాదగిరి, కార్యాలయ సిబ్బంది బత్తిని శ్రీనివాస్, పి.గురున్నాథ్, సత్యనారాయణ,సుజాత, సర్వేశ్వర్,కృష్ణ పాల్గొన్నారు.



పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 11వ తేదీన భువనగిరికి చెందిన షేక్ సలీం భువనగిరి నుంచి హన్మాపురంకు వెళ్తుంటే హ్యాన్మాపురం గ్రామంలో మొబైల్ పడిపోయింది.అదేవిధంగా భువనగిరిలోని అర్బన్‌కాలనీలో అద్దెకు ఉంటున్న మహేష్ మొబైల్ అనంతారం వెళ్లి వస్తుండగా దారి మధ్యలో పోయినది.మొబైల్ పోవడంతో భువనగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో పిర్యాధు ఇవ్వగా వీళ్ళ మొబైల్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నెంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్ ఆచూకీ కనిపెట్టి భాదితుడికి అతని మొబైల్‌ని భువనగిరి రూరల్ పోలీసులు అప్పగించారు.ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుల్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ ఎస్‌ఐ వి.సంతోష్ కుమార్ అభినందిచారు.

గౌస్‌నగర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్ల పండుగ ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని వేషాధారణతో చిన్నారులు మొదటగా ఉట్లు కొట్టారు.ఈ ఈ సందర్భంగా శ్రీ గోపాలకృష్ణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం చైర్మన్ పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ 15ఏండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్‌యాదవ్, నాయకులు బండ బిక్షపతి యాదవ్, భూష బోయిన శ్రీశైలం యాదవ్, పాక మహేష్ యాదవ్, భూషబోయిన కిష్టయ్య యాదవ్, శంకర్‌యాదవ్, అమరేందర్ యాదవ్, బండ నరేష్‌యాదవ్, పాక ప్రసాద్ యాదవ్, కిష్టయ్య యాదయ్య, భానుప్రసాద్, శివ పాల్గొన్నారు.



భువనగిరి: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దివ్య జీవన శ్రీ మురళీకృష్ణ దేవాలయం విద్యానగర్ లో మురళీకృష్ణ స్వామి వారికి ఉదయం నుండి అభిషేకములు, అర్చనలు, సామూహిక సహస్ర పుష్పార్చన పూజలు నిర్వహించారు. మూలవిరాట్ స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మంచి కంటి వెంకటేశం, కార్యదర్శులు పసుపునూరి మనోహర్, కోశాధికారి జూలకంటి వెంకటరమణ,ఆలయ ట్రస్ట్‌సభ్యులు గంగం యాదగిరిరెడ్డి, జూలూరు కృష్ణమూర్తి, ఎరవెల్లి నవీన్‌కుమార్, గుణ గంటి మల్లేశం, చింతపండురాజు, జి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

వలిగొండరూరల్: మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన లోతుకుంట మణిచరణ్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపంపీ చిట్టెడి జనార్దన్‌రెడ్డి మంగళవారం రూ.5వేలు, బాలశంకర్‌గౌడ్ రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల స్వామి, కనకాచారి, పోలేపాక చమ్మయ్య, బండి రవికుమార్, పాండురంగారెడ్డి, నవీన్, మత్స్యగిరి, శివ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

గాలం చేతబట్టిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నిత్యం జనంతో మమేకమయ్యే నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం సాయంత్రం సరదాగా గడిపారు. పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సాయంకాలం వాకింగ్ వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ గాలాలతో చేపలు పడుతున్న యువకులతో కలిసి సరదాగా తానుకూడా చేపలకు గాళం వేసి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ముచ్చట పడ్డారు.

హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని...

సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వీరేశం లేఖ

నవతెలంగాణ -నకిరేకల్

నల్లగొండ జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ మేరకు అందజేసిన లేఖలో జిల్లాలో భారీగా చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని పేర్కొన్నారు. హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో హైడ్రా తరహ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు లేఖలో తెలిపారు.

ఇండ్లు ఇచ్చారు.. సమస్యలు మరిచారు



● విద్యుత్, వీధి దీపాలు లేక అవస్థలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని బిఖ్యాతండా గ్రామంలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు ఇచ్చారు కానీ అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యలను మరిచారు. దీంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో సమస్యల తిష్ట వేశాయి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్దిదారులకు అందించారు. దీంతో లబ్దిదారులు విద్యుత్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయ్యిందంటే చీకటిలోనే ఉండాల్సిన పరిస్థితి దాపురించింది అని వీధిలైట్లు కూడా లేకపోవడంతో అక్కడ ఉండటానికి చాలా కుటుంబాలు భయభ్రాంతులకు గురై కొంతమంది వెళ్లిపోయారని పలువురు తెలుపుతున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి అనేక సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు ఎందుకని లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో సుమారు 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వం నిర్మించింది. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాడని దీంతో స్లాబ్ పేచ్చులు ఊడుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కు మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. బహిర్భూమికి బయటికి వెళ్లాలంటే వీధిదీపాలు కూడా లేవు, విష కీటకాలతో భయభ్రాంతులకు గురికావలసిన పరిస్థితి నెలకొన్నది.అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలన్న కల్పించాలని కోరుతున్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సమస్యలు పరిష్కరించాలి: చంద్యా బిక్యాతండ గ్రామ నివాసి

బిక్యతండా గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలి. చేయవలసిన పనులను పూర్తిచేయాలని కోరారు.

సమస్యలనుపై అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళాము: ఎఈ రాము

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లో ఉన్న సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాము విద్యుత్ కోసం ఎస్టిమేషన్ వేసి కలెక్టర్కు పంపించాము. అధికారులు స్పందిస్తే విద్యుత్ సమస్య తీరుతుంది.



రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉంటడు..విద్యాశాఖ మంత్రి ఉండడు

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు

నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉంటడు కానీ విద్యాశాఖ మంత్రి మాత్రం ఉండడనిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు విమర్శించారు.ప్రభుత్వ విద్య పరిరక్షణకు-సంక్షేమ హాస్టల్ సంరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర జిల్లావ్యాప్తంగా 600 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించారు. మంగళవారం సైకిల్బృందం మండల కేంద్రానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా,మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు మారుతున్న గాని విద్యార్థుల సమస్యలు తీరడం లేదన్నారు.పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింద న్నారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో నూతనంగా అధికార చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చెప్పుకుంటూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేస్తుందన్నారు.రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉంటారు కానీ విద్యాశాఖ మంత్రి ఉండదని విమర్శించారు. విద్యారంగ సమస్యలను చెప్పుకుందామంటే మంత్రి లేక పోయారని విమర్శించారు. రాష్ట్రంలో గురుకులాల పరిస్థితి చాలా దారుణంగా ఉందని గాలి వస్తే గలగల ,వాన వస్తే వలవల అన్నట్లుగా గురుకులాల పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని జిల్లాలో ఉన్న సంక్షేమహాస్టళ్లలో పూర్తిగా శిథిలావస్థకు చేరాయని, వాటిని వెంటనే నూతన భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీబీనగర్ మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సైకిల్యాత్రకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, వనం రాజు, మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు పవన్, శ్రీనివాస్, కార్తీక్, మహేష్, నరేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రూ.8200 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ప్రభుత్వ విద్యపరిరక్షణకై, సంక్షేమ హాస్టల్ సంరక్షణకై సమరభేరి సైకిల్ యాత్ర జిల్లావ్యాప్తంగా 600 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది.5వ రోజు 500 కిలోమీటర్లు తిరుగుతూ మంగళవారం.పోచంపల్లికి చేరుకుంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు చింతలశివ, లావుడియా రాజు మాట్లాడారు.పదేండ్ల నుండిపెండింగ్ లో ఉన్న రూ.8200కోట్ల స్కాలర్షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు.స్కాలర్షిప్‌లు రాక ఉన్నత విద్య చదువలేక మధ్యలోనే ఆపేసిన పరిస్థితి ఉందన్నారు.పాలకులు మారుతున్నా విద్యార్థుల సమస్యలు తీరడం లేదన్నారు.పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా హామీగానే మిగిలిపోయి ందన్నారు.మనలో ఉన్న గురుకులాలకు అద్దె భవాని కొనసాగుతున్నాయి వాటిని సొంత భవనాలు నిర్మించాలి, మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి,లేనిపక్షంలో అధికారుల మెడల్ వంచి, విద్యార్థుల పక్షాన నిరంతరంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేములనాగరాజు,రాహుల్,సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు పవన్, శ్రీనివాస్, కార్తీక్, పరమేష్,మహేష్ నరేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

షరత్తుల్లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో ఎలాంటి షరత్తుల్లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు 2 లక్షల రుణమాఫీచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు సత్యం సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆగస్టు 15 లోపు 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చికొంతమంది రైతులకే రుణమాఫీ చేసిందన్నారు. క్షేత్ర స్థాయిలో కేవలం 50 శాతానికి మించి రుణమాఫీ కాలేదని ఆరోపించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రుణమాఫీ కి ఆంక్షలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.రెండు లక్షల రుణాలు మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా ఇవ్వాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి. మొయినుద్దీన్,గురజా రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, బలుగూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు బుర శేఖర్, బండమేది యాదయ్య వెంకన్న, పాండు, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి ఈనెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవశర్మ రానున్న సందర్భంగా జైనదేవాలయం,శ్రీ సోమేశ్వం స్వామి ఆలయాలను సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను కలెక్టర్ హనుమంతుకే.జెండగే మంగళవారం కొలనుపాక గ్రామంలో ఏర్పాట్లను పరిశీలించారు. రెండు ఆలయాలతో పాటుగా 1104 సంవత్సరంలో నిర్మించబడిన వైష్ణవఆలయమైన శ్రీ శ్రీ వీరనారాయణ స్వామి ఆలయాన్ని గవర్నర్ దర్శించాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామస్తులు కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టం విజేందర్‌రెడ్డి,మాజీ సర్పంచులు ఐలయ్య ,గంగుల శ్రీనివాస్, బక్క రాంప్రసాద్, పైసారాందాస్, నవీన్,మాజీ ఎంపీటీసీ మామిడాలఅంజయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ మామిడాల నర్సింహులు,సీనియర్ నాయకులు తుంగకుమార్,బొంకూరినర్సింహులు, కృష్ణాహరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని, వారికి రక్షణ కరువైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు.మంగళవారం స్థానిక పట్టణకేంద్రంలో సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలకత్తాలో అత్యాచారానికి గురైన డాక్టర్ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలపై దాడులు పెరిగాయని వారన్నారు మహారాష్ట్ర, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలలో దాడులు పెరిగాయని విమర్శించారు.రోజురోజుకు దాడులు పెరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం వాటిని నియంత్రించకపోవడం ప్రభుత్వం తప్పిదమేనన్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు వెంకటయ్య, రాములు, శాంతమ్మ, వరమ్మ ,సుజాత, సుమీల పాల్గొన్నారు.

ఆగస్టు నెల దాటుతున్నా పెన్షన్లు ఇవ్వట్లేదని నిరసన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆగస్టు నెల దాటుతుంది, జూలై నెల పెన్షన్ ఇంతవరకు రాలేదు. తెల్లవారు జామున ఐదున్నర గంటల నుండి బుక్కులు పోస్ట్ ఆఫీస్ వద్ద చేర్చి, టిఫిన్స్ నీళ్లు ఏవి ముట్టుకోకుండా పెన్షన్‌దార్ల నిరీక్షణ,మొహం కడుక్కోకుండా పెన్షన్‌దారుల ఎదురుచూస్తూ మూడు నాలుగు గంటల వరకు వేచి ఉండి వెళ్ళిపోతున్న వైనం.సొమ్మ సిల్లి పడిపోతున్న వయో వృద్ధులు. పెన్షన్లు ప్రభుత్వం నుండి రావట్లేదు, మాకు ఎన్నో ఖర్చులు ఉన్నాయి. ఆరోగ్యం సహకరిస్తా లేదు. ఆసుపత్రిలో చూపించుకోవాలి.మందులు కొనుక్కోవాలి అని, ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఉదయం పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు వాపోతున్నారు. పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షన్‌దారులు నిరసన తెలియజేశారు. ప్రభుత్వం సకాలంలో పెన్షన్లు అందించాలని కోరుతున్నారు.

అర్హత కలిగిన ప్రతి రైతు ఆర్జిని పరిశీలిస్తాం

● జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన ప్రతి రైతు ఆర్జీని పరిశీలించి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. నార్కట్ పల్లి రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్లో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు.2 లక్షల రుణమాఫీపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రేషన్ కార్డు లేని రైతులు, ఆధార్ కార్డులో బ్యాంకు ఖాతాలో తప్పుడు సమాచారం ఉన్న రైతులు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరలోనే ఆర్జీలను పరిశీలించే కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న, ఏఈఓ లు సిహెచ్ శిరీష, విజయలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, గిష్మ రైతులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో ఓటర్ జాబితాను సవరించాలి



చింతపల్లి:అన్ని గ్రామాల్లోని ఓటర్ జాబితాను సవరించాలని సామాజిక నేత గాదరి జంగయ్య, ఎమ్మార్పీఎస్ ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ కోరారు. మంగళవారం చింతపల్లి మండలంలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 40 గ్రామపంచాయతీలు అయినప్పటికీ ఒక్కొక్క గ్రామ పంచాయతీలో ఓటు ఒక వార్డ్ లో ఉంటే మరో వార్డులో నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఎలక్షన్లలో పలుమార్లు తమ ఓటు హక్కును ఎక్కడ వినియోగించుకోవాలో ఏ బూతులు ఓటు వేయాలను వారికే అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా మండల స్థాయిలో బీఎల్ఓ లు అసలు ఓటర్లు జాబితాను ఎందుకు సవరించడం లేదని, ఉదాహరణకు కురుమేడి గేట్ కాడ నివసించినటువంటి ఓటర్లు కురుమేడు గ్రామపంచాయతీలో ఓటు వేయాల్నా అసలు ప్రాథమిక స్కూల్లో ఓటు వేయాల్నా .... అన్న సందిగ్ధంలో ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. బీఎల్ఓలు ఓటర్ స్లిప్పులు పంచినప్పటికీ అందులో పూర్తి సమాచారం ఉన్నప్పటికీ.. ఓటర్లు మాత్రం తాము నివసించిన ప్రదేశంలోనే ఎక్కడైతే నివసిస్తున్నామని అదే వార్డులో ఓట్లు ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి ఓటర్ జాబితాను సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రవీణ్ కుటుంబానికి బండి సజయ్ పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన తప్పీ ప్రవీణ్ కుమార్ అమెరికాలో ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చెందడంతో తప్పీ ప్రవీణ్ డెడ్ బాడీని గ్రామానికి తీసుకురావడానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు స్పందించి వెంటనే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను తెలియజేశారు. అనంతరం ప్రవీణ్ తండ్రీ నాగయ్యతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చే బాధ్యత తమదని తెలిపారన్నారు.

కోదాడ పెద్ద చెరువు కబ్జా

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పెద్ద చెరువు సుమారు 360 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్టు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణంలో మంచినీటికి పెద్ద దిక్కుగా ఉన్న కోదాడ పెద్దచెరువు ఆక్రమణల చెరలో చిక్కుకుంది. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా చెరువు ఆక్రమణలకు మాత్రం అడ్డుకట్ట వేసేవారు కరువయ్యారు. 720 ఎకరాల విస్తీర్ణంతో ఉండాల్సిన కోదాడ పెద్ద చెరువు నేడు 400 ఎకరాలకు తగ్గిందంటే ఏ మేరకు ఆక్రమణకు గురువుతుందో ఇట్టే అర్థమవుతోంది. తాజాగా చెరువుల ఆక్రమణల విషయంలో ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేసి చర్యలు మొదలు పెట్టడంతో కోదాడ పెద్ద చెరువు తెరపైకి వచ్చింది. ఇది ఇలా ఉంటే చెరువు శిఖం ఎఫ్‌టిఎల్ నిబంధనలకు విరుద్ధంగా ఎల్లర్స్ రిక్రియేషన్ క్లబ్ నిర్మించారు. ఇక్కడ ఇండోర్ స్టేడియాన్ని కడతామని దాన్ని ఫంక్షన్హాల్గా మార్చి అద్దెకు ఇచ్చుకున్నారు.

లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కోదాడటౌన్



ది కోదాడ లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఎన్నికల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునం కృష్ణ, ఉపాధ్యక్షులుగా పెద్ది చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా యలమందల నరసయ్య, సహాయ కార్యదర్శులుగా పప్పుల కోటయ్య, సామా వెంకటరెడ్డి, కోశాధికారి షేక్ జానిబాబులు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారి అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, అల్తాఫ్ హుస్సేన్,మాజీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-మద్దిరాల

మద్యంమత్తులో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చౌళ్లతండాలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై యం వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. చౌళ్ల తండాకు చెందిన భూక్యా నవీన్(24) గ్రామ పంచాయతీ వర్కర్‌గా పని చేస్తూ, గత రెండు నెలల నుండి మద్యం తాగుడుకు బానిసై గత శుక్రవారం విపరీతంగా మద్యం తాగి ఇంటికి వెళ్లి తండ్రితో సూర్యాపేటకు వెళ్ళాలి బైక్ ఇవ్వమని గొడవ పడ్డాడు. మత్తులో ఉన్న కొడుకుకు బైక్ ఇవ్వను అని తండ్రి తెలపడంతో మనస్తాపం చెంది తండా శివారులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకొన్న తల్లిదండ్రులు వైద్యం కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. తండ్రి భూక్యా మల్సూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, పంచనామా నిర్వహించి మృతదేహంను అతని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

● తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవికుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తుంగతుర్తి విద్యవైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్,బొజ్జ సాయికిరణ్,గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, పడమటి మధు, బొంకూరి నాగరాజు పాల్గొన్నారు.

'మా కుటుంబానికి ఫౌతి చేయరా సారూ'...

నవతెలంగాణ- చింతపల్లి

అన్ని రికార్డులు కరెక్టు ఉన్నప్పటికీ మా కుటుంబానికి ఫౌతి ఎందుకు చేయరని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకెళ్తే .. మండలంలోని ఉమ్మాపురం గ్రామానికి చెందిన కేశగోని లింగమ్మ ఆరేండ్ల క్రితం చనిపోయిన తర్వాత తన ముగ్గురు కుమారులకు వారసత్వంగా ఫౌతి ప్రకారంగా ఆ ముగ్గురు అన్నదమ్ములకు రికార్డు ప్రకారంగా ఎక్కాలి ఉన్నదని, ఆరేండ్ల నుండి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎందుకు ఫౌతి కావటం లేదని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉండగా తన తల్లి చనిపోయిన తర్వాత ఎన్నో పైరవీలు చేసి మూడో కుమారుడైన రాములు కు ఏలా ఫౌతి చేశారని, మిగతా ఇద్దరు అన్నదమ్ములకు ఎందుకు కావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన కేశగోని లింగమ్మ పేరు మీద మూడు ఎకరాల 20 గుంటలు భూమి ఉన్నప్పటికీ.. మూడో కుమారుడైన రాములు కు ఒక ఎకరం భూమి ఎక్కించి మిగతా భూమి ఎక్కడ పోయిందని.. ప్రశ్నిస్తున్నారు. కుమ్మాపురం గ్రామంలో సర్వేనెంబర్ 33 లో మూడెకరాల 20 గుంటల భూమి ముగ్గురు అన్నదమ్ములు కాస్తూ కబ్జా కలిగి ఉండి సేద్యం చేసుకున్నప్పటికీ నామమాత్రంగా, భూమి చేసుకుంటున్నారు తప్ప రికార్డు..లు మాత్రం ఎందుకు నమోదు చేయడం లేదని, అసలు రెవెన్యూ అధికారులు ఉన్నట్టా లేనట్లా అని బాధితుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మా కుటుంబానికి చెందిన వారసత్వంగా వస్తున్న భూమిని ఫౌతి చేయించగలరని బాధితులు పై అధికారులను ప్రాధేయ పడుతున్నారు.

కబడ్డీ క్రీడా పోటీలను జయప్రదం చేయండి

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగార్జున సాగర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో నేడు జరిగే బాల, బాలికల కబడ్డీ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ వీరోచిత పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారని తెలిపారు. చదువుతో పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యారంగ సమస్యల పట్ల పరిష్కార మార్గాన్ని చూపిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.

భూ తగాద దాడి కేసులో నిందితుల రిమాండ్

నవతెలంగాణ-తుంగతుర్తి

భూతగాద విషయంలో దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన బిక్షం తన వ్యవసాయ భూమిలో గత జూన్ నెలలో ట్రాక్టర్ తో దున్నుతుండగా అన్నారం గ్రామానికి చెందిన గుండాల బుచ్చయ్య కుటుంబ సభ్యులు బిక్షం వ్యవసాయ భూమిలోకి అక్రమంగా చొరబడి ఈ భూమి తనదంటూ బిక్షంపై గొడ్డలితో దాడికి ప్రయత్నం చేశాడని తెలిపారు. దీంతో బిక్షం ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ డానియల్ గుండాల బుచ్చయ్య, గుండాల ఉప్పమ్మ, గుండాల మాధవి, షేక్ అఖిల్ బాషాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని అన్నారం గ్రామంలో మంగళవారం అరెస్టు చేసి జడ్జి ముందు ప్రవేశపెట్టగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఇట్టి కేసులో మిగిలిన నిందితులు గుండాల మాధవి,షేక్ అఖిల్ పాషా పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి కబ్జాలో ఉన్న వారి భూములోకి అక్రమంగా ప్రవేశించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపైచర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్ట మండలం వంగపల్లి మంగళవారంచోటుచేసుకుంది.సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం..వాంకుడోత్ కీమ్యానాయక్(55) ఎక్సైజ్ కానిస్టేబుల్.ఆలేర్ తన ఫ్యాషన్ ప్రో బైక్ నెంబెర్ ఏపీ 11-ఏజి-6148 తన బైక్ మీద భువనగిరిలో తపాల్ డ్యూటీ చూసుకొని ఆలేరుకు వస్తుండగా మార్గమధ్యమంలో హైదరాబాద్-వరంగల్ ఎన్ హెచ్ 163 పైన వంగపల్లి గ్రామ శివారులోని కార్తికేయ ఇండస్ట్రీస్ దగ్గర మధ్యాహ్నం సుమారు 03.30 గం.లకి వచ్చేసరికి, అదే సమయంలో వెనుక నుండి కార్ నెంబర్ టీఎస్ -03-ఈయు-7362 గల డ్రైవరు తన కార్ ను అతి వేగంగా నడిపి, వంకుడోత్ కీమ్యానాయక్ బైక్‌ను ఢీకొట్టాడు.దీంతో కీమ్యానాయక్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని కుమారుడు తిలక్‌నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వార్తలు రాసే వాడే జర్నలిస్టు

- నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం
- రాష్ట్ర ప్రెస్ అకాడమీచైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

వార్తలు రాసే వాడే నిజమైన జర్నలిస్టు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వార్తలు రాయకుండా అక్రిడేషన్ కార్డులు కొనుగోలు చేసిన వారు జర్నలిస్టులు ఎలా అవుతారన్నారని ప్రశ్నించారు.త్వరలో జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు.స్థానిక జర్నలిస్టులు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులందరికీ సమస్యలున్న మాట వాస్తవమన్నారు. గతంలో ఏ ప్రభుత్వము జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించారని తెలిపారు.రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులతో కమిటీని ఏర్పాటు చేసి చిన్న పెద్ద పత్రికల మధ్య ఉన్న సమస్యలు,జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు.తదుపరి అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాల వంటి వాటిపై స్పష్టత ఇస్తామన్నారు.డబ్బులు పెట్టి అక్రడిటేషన్‌కార్డులను కొనుగోలు చేసిన సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయన్నారు.అందుకే నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా త్వరలో ఒక కమిటీని నియమించి సమస్యలన్నింటిని కొలిక్కి తెస్తామని స్పష్టం చేశారు. ఇకముందు జర్నలిస్టుల



అక్రిడిటేషన్లు చిన్న పెద్ద పత్రికల మధ్య తేడాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పత్రికల సర్క్యులేషన్ బట్టి అక్రిడేషన్ కార్డుల సంఖ్య పెరుగుతుందే తప్ప అన్ని పత్రికలు, జర్నలిస్టులు అంతా సమానమేనని వివరించారు. రాష్ట్రంలో 25 వేల మంది జర్నలిస్టులు పనిచేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులకు, హెల్త్ కార్డులకు, ఇంటి స్థలాలకు సంబంధం లేదని వివరించారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల హామీతో దీక్ష విరమించిన సీపీఐ(ఎం) నాయకులు

- రోడ్డు నిర్మాణం జరగకపోతే మరో పోరాటం తప్పదు
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల - లక్ష్మాపురం మట్టి రోడ్డుకు బదులుగా బీటీరోడ్డు నిర్మాణం చేసి ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మునిపంపుల గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని మంగళవారం పంచాయతీరాజ్ డీఈ అలంపల్లి శ్రీనివాస్, ఏఈగా గాలయ్య సందర్శించి దీక్షను విరమింపజేశారు. దీక్షలో ఉన్న నాయకులు అందించిన వినతిపత్రంను అధికారులు స్వీకరించి, అనంతరం వారు మాట్లాడుతూ గత కాలం నుండి బీటీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నది వాస్తవమేనని ఐదు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని నిధులు మంజూరు కాగానే మొదటి ప్రాధాన్యతగా రోడ్డుకు నిదులు కేటాయించి త్వరలోనే బిటి రోడ్డు వేయిస్తామని హామి ఇచ్చి దీక్ష విరమింపజేశారు. సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు అనేక సంవత్సరాలుగా గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు ఐదు రోజుల పాటు పోరాటం చేస్తే స్పందించి దీక్షాశిబిరంకు వచ్చి హామీ ఇచ్చిన పంచాయతీరాజ్ అధికారులకు ఆయన దన్యవాదాలు తెలిపారు. వెంటనే ప్రతిపాదనల పంపి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, అనేక వర్గాల ప్రజలు ఎదుర్కొనే సమస్యను



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబందిత గ్రామ ప్రజలను సమీకరించి మరో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటి సభ్యులు జంపాల అండాలు, కల్లూరి నగేష్, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, గ్రామ నాయకులు ఉంద్రాతి నర్సింహ్మా యండి మైనోద్దీన్, గునుగుంట్ల సత్యనారాయణ, జోగుల శ్రీనివాస్, తాళ్ళపల్లి జితేందర్, జంపాల ఉమాపతి, తొలుపునూరి చంద్రశేఖర్, భూడిద భిక్షం, పులిపలుపుల నాగార్జున, నోముల రమేష్, కుక్కడపు స్వామి, మేడి బాషయ్య, సిరిశాల యాదగిరి, అప్పం సురేందర్, ఆకుల మల్లమ్మ, శేఖర్, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య, ఖలిమొద్దిన్, హరికృష్ణ, వస్కుప్పల ఎల్లయ్య, నోముల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు దివిస్ సహాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం కొయ్యలగూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దివిస్ యజమాన్యం సమకూర్చిన 1లక్ష రూపాయల విలువగల నోట్బుక్స్,వాటర్ బాటిల్స్,స్కూల్ బ్యాగ్స్, శాండిల్స్ చెప్పులను మంగళవారం విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా దేవలమ్మ నాగారం ప్రధానోపాధ్యాయులు గురువా రావు మాట్లాడుతూ దివిస్ యాజమాన్యం సమకూరుస్తున్న ఆర్థిక సాయాన్ని విద్యార్థులు వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత చదవుల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మాజీ సర్పంచులు గడ్డ నరసింహ,మాచర్ల కృష్ణ స్కూల్ కమిటీ చైర్మన్ కే.అశోక్ పాఠశాల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,శివజ్యోతి దివిస్ సిఎస్ ఆర్ ఇంచార్జ్ బి.గోపి,.సాయికృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన గుండు శ్రీను, మండలంలోని ఒగోడు గ్రామానికి చెందిన కట్టకూరి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరువురి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పేద ప్రజలకు సేవలందించడంలో లయన్స్ క్లబ్ అగ్రగామి

నవతెలంగాణ -శాలిగౌరారం



ప్రపంచం లో 220 దేశాల్లో కోట్లాది మందికి నిత్యం సేవలందింస్తున్న లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలందిచడం అగ్రగామి ఉందని రాష్ట్ర మల్టిఫుల్ కౌన్సిల్ పాస్ట్ చైర్మెన్ తీగల మోహన్ రావు అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ ఆసుపత్రి సహకారంతో డాక్టర్ యానాల మోహన్ రెడ్డి సతీమణి శకుంతల జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిభిరం, జోన్ చైర్మెన్ ఉప్పల వెంకటరమణ తండ్రి బాల నర్సయ్య జ్ఞాపకార్థం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణి,ఆసుపత్రికి ఈసీజీ మిషన్ అందజేత, వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాలను తీగల మోహన్ రావు ప్రారంభించి మాట్లాడారు. కంటి వైద్య శిబిరం లో 200 మందికి పరీక్షలు నిర్వహించి 26 మందిని ఆపరేషన్ కు చేయడానికి గుర్తించారు. .అనంతరం శాలిగౌరారం లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని,లయన్స్ భవన నిర్మానానికి సేకరించిన స్థలాన్ని మోహన్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా 2వ గవర్నర్ కేవి ప్రసాద్,జిల్లా క్యాబినెట్ పాస్ట్ కోశాధికారి దుబ్బాక వెంకటరెడ్డి,రీజన్ చైర్మెన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సూర్యాపేట కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ ఉప్పల రాజేంద్రప్రసాద్,క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,పాస్ట్ జోన్ చైర్మెన్లు దేవరశెట్టి శ్రీనివాసులు,ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ ఉపాధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి,తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఉట్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు

నవతెలంగాణ-తిరుమలగిరి





శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్ల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, చిర్రబోయిన హనుమంతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్,మరియు యాదవ సంఘం సభ్యులు గాదరబోయిన లింగయ్య, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల కృష్ణాష్టమి సంబరాలు

శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలోని చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలో సందడి చేశారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పిల్లా పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు చిన్ని కృష్ణుడి పాదాలను ఇళ్ళ ముందు వేసి ఇంట్లోకి ఆహ్వానిస్తూ భక్తిని చాటుకున్నారు. ఏ ఇంట్లో చూసినా చిన్నారి గోపికలు, మురళీధరులుగా కనిపిస్తున్న చిన్నారి కృష్ణులు, యశోద మాత వేషధారణలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ కనువిందు చేశాయి.

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- ఎంపీడీఓ శర్మ

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా, సమన్వయంతో నిర్వహించాలని మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ కోరారు. మంగళవారం మండలంలోని కుర్యతండా, కుంటకిందితండా ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు మార్పులు పకడ్బందీగా చేయాలని కోరారు. నిర్ణీత గడువులోగా సవరణ పూర్తి చేయాలని కోరారు. జనవరి ఒకటి, 2025 నాటికి 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. సంబంధించిన ఫాంలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్ రెడ్డి, జైసింగ్, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

29న చిట్యాల పట్టణంలో బోనాల పండుగ

నవతెలంగాణ- చిట్యాల

పట్టణంలో ఈనెల 29న బోనాల పండుగను జరుపుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, పుర ప్రముఖులు నిర్ణయించారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.చిట్యాల పట్టణ ప్రజలందరూ శాంతియుతంగా,భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, నాయకులు పోకల దేవదాసు, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పందిరి రమేష్,రుద్రవరం యాదయ్య, ఎస్కె షఉకుర్,నారబోయిన శ్రీనివాస్ , జిట్టా చంద్రకాంత్, చొల్లేటి శ్రీకాంత్, వివిధ కులవృత్తుల వారు పాల్గొన్నారు.

నమ్ముకున్న కార్యకర్తకు అండగా దైద రవీందర్

నవ తెలంగాణ -నకిరేకల్

తనను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కంటి ఆపరేషన్ చేయించి అండగా ఉన్నాడు. నకిరేకల్ పట్టణానికి చెందిన ఎండి. యూసుఫ్ కు కంటి ఆపరేషన్ అవసరమైంది. చెన్నైలోని శంకర్ నేత్రాలయలో సొంత ఖర్చుతో రూ.50 వేలతో ఆపరేషన్ చేయించి మానవత్వం చాటుకున్నాడు. కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని నిరూపించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నేను అనగా కమ్మంపాటి నిర్మల భర్త:నర్సింహా,వయస్సు: 42 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం.1-99, చిట్యాల టౌన్ మరియు మండలం, నల్లగొండ జిల్లా. నా యొక్క పుట్టిన తేది: 20.10.1982 నా యొక్క ఆధార్ నెం.3054 1055 7689, పాన్ కార్డు నెం.OBUPK0968N వీటి ప్రకారం నా యొక్క పేరు కమ్మంపాటి నిర్మల భర్త: నర్సింహా కానీ నా యొక్క వివాహానికి ముందు పదవ తరగతి మెమోలో మాత్రం మంగమ్మ ఏరుకొండ తండ్రి:ఏరుకొండ కోటయ్య అని నమోదు అయినది. ఈ రెండు పేర్లు నావే మరియు ఆమెను నేనే అని తెలియజేయుచున్నాను. కావున పరిగణించ గలరు.

ఇట్లు
కమ్మంపాటి నిర్మల
భర్త: నర్సింహా
సెల్: 9618227922.

ఐద్వా గ్రామకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



కనగల్ మండలకేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఆ సంఘం జిల్లాప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షురాలుగా ఎర్ర జిల్లా పార్వతమ్మ కార్యదర్శిగా గుణగంటి మాధవి, సహాయ కార్యదర్శిగా ఆవుల అనిత, ఉపాధ్యక్షురాలు పార్వతమ్మ కమిటీ సభ్యులు మేరీ, వేముల సాయమ్మ ,కందిమల్ల జయమ్మ, లక్ష్మమ్మ ,జానకి, లింగమ్మలను ఎన్నుకున్నారు.

నేడు గద్దర్ గాన సంస్మరణను విజయవంతం చేయాలి: ఏపూరి

నవతెలంగాణ-సూర్యాపేట

నేడు ప్రజా యుద్దనౌక గద్దర్ గాన స్మరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శుభమస్తు ఫంక్షన్ హల్‌లో గద్దర్ గాన స్మరణ ఏర్పాట్లను పరిశీలించి కళాకారులతో కలసి ఆడి పాడి మాట్లాడారు. గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే క్రమంలోనే బుధవారం సూర్యాపేటలో ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గద్దర్ గానస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో ఎంఎల్ పార్టీ, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు భాగస్వాములై పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రముఖ వాగ్గేయకారులు పసునూరి రవిందర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది కళాకారులతో జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, కళాకారుల ఆట పాటతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గద్దర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నవలె ఉపేందర్, అనంతుల మధు, బారీ అశోక్, విజయ్లతో పాటు కళాకారులు శ్రీను, రమేష్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కవితకు బెయిల్ మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవితకు బెల్ మంజూరుపై ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత హర్షం వ్యక్తం చేశారు.ఆమె మంగళవారం 'నవతెలంగాణ'తో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జాగృతి సంస్థ ఏర్పరిచి తాను ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా మహిళలు ఉద్యమంలో పాలు పంచుకునే విధంగా చైతన్యపరిచిన వ్యక్తి కవిత అని పేర్కొన్నారు కేసీఆర్ బిడ్డగానే కాక స్వతహాగా తెలంగాణ ఉద్యమ ంలో పాల్గొని రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర వహించిన కవితపై కేసులు పెట్టడం బాధాకరమన్నారు. కవిత ధర్మం వైపు నిలబడ్డదని, తీర్పు కూడా అనుకూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


'రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పోరాటం'

నవతెలంగాణ-చివ్వెంల

రాజ్యాధికార సాధనే లక్ష్యంగా వికలాంగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. మండలంలోని దురాజ్ పల్లిలో నిర్వహించిన సంఘం 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ గౌరవ అధ్యక్షురాలు గిద్దె భాగ్యమ్మ మృతి పట్ల సంఘం నేతలతో కలిసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మీనమేషాలు లెక్కించడం దురదృష్టకరమని విమర్శించారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, గోగుల శేఖర్, జంజీరాల సుధాకర్, గుణగంటి వెంకటేశ్వర్, కొండ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయాల పట్ల ధర్నా

నవతెలంగాణ-కోదాడరూరల్



తమ కాలనీకి విద్యుత్ సరఫరాను కల్పించాలని కోరుతూ నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద స్థానికులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకెళితే.. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలోని బుడగజంగాల కాలనీకి గత రెండు నెలలుగా విద్యుత్ సరఫరా రావడం లేదని ఆరోపిస్తూ కాలనీకి చెందిన వారు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ సౌకర్యం లేక కాలనీలో దోమల బెడద కారణంగా విష జ్వరాల బారిన పడుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇరువురు విష సర్పాల కాటు గురయ్యారని, చీకట్లో భయం భయంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి అజయ్ కుమార్ ఆందోళన చేస్తున్న వారి సమస్యను తెలుసుకుని విద్యుత్ శాఖ ఏఈ సైదా దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో నివాసముంటున్న వారి ఇళ్లకు విద్యుత్ మీటర్లు లేవని, విద్యుత్ మీటర్ల కు డీడీలు చెల్లిస్తే వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ చెప్పడంతో ధర్నా ను విరమించారు. ఈ కార్యక్రమంలో రాములు, ఎలమంద, వెంకన్న, సైదులు, రాజలింగం, చంద్రయ్య, ఆండలమ్మ, ప్రమీల, లచ్చమ్మ పాల్గొన్నారు.

యానాల శాంతమ్మకు నివాళులు

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ ప్రముఖ వైద్యులు, లయన్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్ మోహన్ రెడ్డి సతీమణి యానాల శాంతమ్మ అనారోగ్యంతో మృతి మృతి చెందారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, స్థానిక మల్టిపుల్ నాయకులతో కలిసి మోహన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ జిల్లాల లయన్ మల్టిపుల్‌కౌన్సిల్ చైర్మెన్ హనుమాండ్ల రాజిరెడ్డి, మల్టిపుల్ పాస్ట్ చైర్మెన్ విద్యాసాగర్ రెడ్డి, జిల్లా గవర్నర్ ప్రభాకర్ రెడ్డి యారాల, రెండవ వైస్ గవర్నర్ కె.వి.ప్రసాద్, ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్ నాథ్ రావు, స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.ప్రకాశరావు, వంటెపాక సోమేష్, డి.సి లు డి.సూర్యకుమార్, రాంమోహన్ రావు, కె.నారాయణరెడ్డి, వై.యాదగిరి రెడ్డి, దేవర శెట్టి పెద్ద శ్రీనివాసులు, అశోక్ రావిరాల, కె.ప్రేమ్ నాథ్ రెడ్డి , కె.వెంకట్ రెడ్డి ఉన్నారు.

30న మంత్రి ఉత్తమ్ పర్యటన

- హెలీపాడ్ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో నీటిపారుదల, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నెల 30న పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థల పరిశీలన చేశారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల కోసం వస్తున్న మంత్రి పర్యటనకు ఆర్అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ కాజన్ గౌడ్, డిఈ రమేష్‌బీ ఆర్డీఒ శ్రీనివాసులు, తహసిల్దార్ టి. సురేందర్ రెడ్డిబీ ఎస్సై సైదిరెడ్డి స్థల పరిశీలన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ చిలకల శ్రీనివాస రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తల సీతా రెడ్డి, కాకునూరి హానిమి రెడ్డి, హుస్సేన్, లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట రెడ్డి, చితిర్యాల సురేందర్, వీరాచారి, మోర్తాల శివారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUDGE: FAMILY COURT AT: NALGONDA.
G.W.O.P.NO. 13 OF 2024

Between:
Chintapenta Srinivasa Surya Satya Sreedhar ...Plaintiffs.
AND
To whom so ever it may concern. ...Defendant.

To
Take notice that the above name petitioner has filed the above GWOP to declare/appoint him as guardian of the person and property of the minor ward name Chintapenta Sreeya Vaishnavi D/o Chintapenta Srinivasa Surya Satya Sreedhar and also accord to permission to sell away residential house bearing No.6-6-191, measuring 555 Sq. Yards,consisting of two rooms roofed with RCC situated at Ravindra Nagar, Nalgonda town and District, bounded as North: House of Errabothu Amrutha Reddy and Open plot of Nagireddy, South: Road, East: House of Samudrala Ravi, West: House of Nagireddy and the said case is posted to 30-08-2024 for appearance.

Therefore, anybody has got any objection or interest may approach the Hon'ble court on the said date at 10-30 am with authenticated documents. Otherwise, the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.

IN THE COURT OF THE MVACT CUM XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No.1178 of 2023

Between:
J.Narsimha ...Petitioner
AND
T.Ravinder & another ...Respondents

To,
T.Ravinder Reddy S/o T Venkat Reddy Age: Major, Occu:Business R/o H.No.1-121, Yellapuram, Palakeedu Suryapet, Telangana

Please take notice that the petitioner above named filed the above case against you for grant of compensation for the injuries sustained by him in a motor vehicle accident occurred on 20.08.2022 under the limits of PS Kandukur which was caused by your vehicle Car bearing No.T'S 29 TA 8359. The above case is posted **to 10.09.2024 at 10.30 AM** in the court above mentioned for your appearance either in person or through an Advocate failing which the matter will be decided by setting you exparte.

(BY ORDER OF THE COURT)
B.ROJA RAMANI
G.JAGANNAADH
ADVOCATES
16-2-705/9/A. Anand Nagar
Malakpet, Hyderabad-36
98489 22144, 98480 64539

IN THE COURT OF THE JUDGE: FAMILY COURT AT: NALGONDA.
G.W.O.P.NO. 14 OF 2024

Between:
Aithagoni Swamy ...Plaintiffs.
AND
To whom so ever it may concern. ...Defendant.

To
Take notice that the above name petitioner has filed the above GWOP to declare/appoint him as guardian of the person and property of the minor ward name Aitagoni Srivastsava S/o Swamy and also accord to permission to sell away residential house bearing No.3-7, inside residential zone, measuring 242 Sq. Yards=202-33 Sq.Mtrs, Plinth area 400-00 Sq feets with RCC roof, situated at G. Chennarama village of Nalgonda mandal, Nalgonda District, bounded as North: 18'0 wide road, South: House of Aitagani Chinna Sathaiah, East: House of Mettu Paramesh, West: House of Aithagoni Kashaiah and the said case is posted to 30-08-2024 for appearance.

Therefore, anybody has got any objection or interest may approach the Hon'ble court on the said date at 10-30 am with authenticated documents. Otherwise, the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.